ప్రెస్ రిలీజ్ తేది.26-03-2021

వాక్సినేషన్ ఎక్కువగా జరిగితే పాజిటివ్ రేటు తగ్గుతుందని, ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించిన వారికి కోవిడ్ వాక్సినేషన్ వంద శాతం జరుగాలని జిల్లా కలెక్టరు డాక్టర్ ఎ.శరత్ వైద్య అధికారులను ఆదేశించారు.

శుక్రవారం నాడు జనహిత భవన్‌లో వైద్య ఆరోగ్య శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖల సమన్వయ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించిన వారికి ఆశా, ఎఎన్ఎం, అంగన్‌వాడీ సిబ్బంది సహకారంతో ప్రతి ఆరోగ్య కేంద్రంలో వంద మందికి పైగా వాక్సినేషన్ జరిగేలా చూడాలని, వాక్సినేషన్ కోసం అవగాహన కల్పించాలని, ఏ రోజు ఎవరికి అనేది యాక్షన్ ప్లాన్ ప్రకారం వంద శాతం లక్ష్య సాధన జరుగాలని, ప్రతి రోజూ వాక్సినేషన్ రిపోర్టు సమర్పించాలని వైద్య అధికారులను ఆదేశించారు. బాన్సువాడ, దోమకొండ మండలాలు పురోగతి సాధించాలని, బికనూర్ మండలం, రాజంపేట మండలాలు పురోగతిలో వున్నాయని, వాక్సినేషన్ ఎక్కువ సాధిస్తే పాజిటివ్ రేటు తగ్గుతుందని తెలిపారు. జిల్లా సరిహద్దు మదునూర్ చెక్‌పోస్టు వద్ద పరీక్షలు ఎక్కువగా నిర్వహించాలని, కిట్స్ అందుబాటులో వుంచుకోవాలని, ప్రయిమరీ కాంటాక్టులను గుర్తించి పరీక్షలు నిర్వహించాలని తెలిపారు.

హెల్త్ ఇండికేటర్స్ సమీక్షిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో **80** శాతం పైగా ప్రసవాలు జరుగాలని, నిర్దేశించిన సమయాలలో గర్భిణీ పరీక్షలు నిర్వహించాలని, పౌష్టికాహారం, ఆర్థిక సహాయం పక్కాగా అందించాలని, హైరిస్క్ కేసుల పట్ల జాగ్రత చర్యలు చేపట్టాలని, కెసిఆర్ కిట్స్ వెంటనే అందించాలని ఆదేశించారు. ఎఎంసి రిజిస్ట్రేషన్స్, అంగన్‌వాడీ డే పక్కాగా నిర్వహించాలని సిడిపిఓ, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లను ఆదేశించారు. క్షయ వ్యాధిగ్రస్థుల గుర్తింపు, మందులు, ఆర్థిక సహాయం పట్ల వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

సమీక్షలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ చంద్రశేఖర్, ప్రభుత్వ ఆసుపత్రి కోఆర్డినేటరు డాక్టర్ అజయ్, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిణి అనూరాధ, పిహెచ్‌సి, సిఎస్‌సి మెడికల్ ఆఫీసర్స్, హెల్త్ సూపర్‌వైజర్లు, సిడిపిఓలు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

=========================*జిల్లా పౌర సంబంధాల అధికారి, కామారెడ్డి గారిచే జారీ చేయనైనది*